ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు

మల్కాజిగిరి : ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్లాపూర్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి బానోత్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ కరిపే, శివశంకర్.

కీసర: ఎమ్మెల్సీ కవిత పుట్టిన రోజు సందర్భంగా కీసరలో మొక్క నాటుతున్న మాజీ సర్పంచ్ మాధురి వెంకటేశ్, బీఆర్ఎస్ నేతలు

లైంగికదాడి చేసిన నిందితున్ని శిక్షించాలి

మల్కాజిగిరి చౌరస్తాలో ధర్నా చేస్తున్న ఆశవర్కర్స్ యూనియన్

మల్కాజిగిరి మార్చి 13: ఆశవర్కర్‌పై లైంగిక దాడి చేసిన నిందితుడిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని గురువారం మల్కాజిగిరి చౌరస్తాలో మండల కమిటీ ఆశ వర్కర్స్ యూనియన్ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి నర్సింగరావు, ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా, మండల నాయకులు హేమలత, వసంత, రాణి, బాలమణి, శేశికళ, చంద్రకాంత, సంతోష, మాదవి, రాజ్యలక్ష్మి, నమ్రత, మీనా, అనురాధ, అర్చన, పావని, శాలిమ, పవిత్ర, సుజాత, భారతి, సురేఖ, మమత, మహిశ్వరి, సునీత, శాంతికుమారి, సుగంధ, స్వప్న, పద్మ, అలివేలు, రేణుక, సౌజన్య, మౌనిక, శిరీష, సరిత, భాగ్యలక్ష్మి, దివ్య, రోహిణి, సుగుణ, స్వాతి, స్వప్న, అనిత, జయశ్రీ పాల్గొన్నారు.

హోలీని ప్రశాంతంగా జరుపుకోవాలి

ఘట్‌కేసర్: హోలీ పండుగను స్నేహపూర్వక వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని ఇన్‌స్పెక్టర్ పరశురాం సూచించారు. బహిరంగ ప్రదేశాలలో ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగు నీళ్లు చల్లకూడదని, బైకులపై, కార్లలో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని అన్నారు. అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రేవ్‌యార్డు,పార్కుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే' బండారి' శంకుస్థాపన

ఉప్పల్, మార్చి 13: చిల్కానగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి కార్పొరేటర్, మాజీ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ పార్కులో కాంపౌండ్ వాల్ పెయింటింగ్, బెంచీలు, గార్డెన్ గ్రాసింగ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి గ్రేవ్‌యార్డ్‌లో స్టాంర వాటర్ డ్రెన్ పైప్ లైన్, గ్రేవ్‌యార్డ్ ఫ్లోరింగ్, స్టోర్ రూమ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని పార్కులకు, గ్రేవ్‌యార్డ్‌ల్లో మౌలిక వసతుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గీతా ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, బాలాజీ ఎంక్యూవెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కుమ్మరి సంఘం అధ్యక్షులు, వారి కార్యవర్గ సభ్యులు డివిజన్ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల

జడ్సీని కలిసిన ఎమ్మెల్యే

ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ని తన కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. నిధులు విడుదల చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, గీత ప్రవీణ్ ముదిరాజ్, శిరీష సోమశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, నాగేశ్వర్ రావు, పాల్గొన్నారు.

మైసమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు

నాచారం డివిజన్ పరిధిలోని శ్రీ రామ్‌నగర్‌లో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ భరత్‌నగర్‌లోని శ్రీ మహా లక్ష్మీ దేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేతనాలు ఇవ్వాలని కార్మికుల నిరసన

కీసర, మార్చి 13: దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసర, దమ్మాయిగూడ, చీర్యాల్, యాద్గార్‌పల్లి తదితర గ్రామాల్లో పని చేసే మున్సిపల్ కార్మికులకు 3 నెలల పాటు జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు గురువారం రోడ్డు ఎక్కి కార్మికులు నిరసనకు దిగారు. తమ కుటుంబ పోషణ భారమవుతుందని, ప్రతి నెల జీతాలు క్రమం తప్పకుండా ఇవ్వాలని మున్సిపల్ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పోచారం: పోచారం మున్సిపాలిటీలో విలీనమైన గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని కార్మికులు గురువారం సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో పోచారం కమిషనర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇటీవల ప్రభుత్వం పోచారం మున్సిపాలిటీలో చౌదరిగూడ,వెంకటాపురం, కాచివానిసింగారం, ప్రతాపసింగారం, కొర్రెమలను విలీనం చేసింది. ఈ గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు లేదని సీపీఎం నాయకులు చింతల యాద య్య,మండల సీపీఎం కార్యదర్శి నార్కట్‌పల్లి సబితలు కమిషనర్‌కు వివరించారు. అధికారులు వెంటనే స్పందించి విలీన గ్రామాల కార్మికులకు వేతనాలు విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

పోచారం మున్సిపాలిటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

మొల్లమాంబకు ఘన నివాళి

చర్లపల్లి: చిన్న చర్లపల్లిలో కుమ్మర మొల్లమాంబ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి గురువారం పూలమాల వేసి నివాళుల ర్పించిన డివిజన్ కుమ్మర సంఘం నాయకులురవి, రాజు, కే.రాజు, రామకృష్ణ, కృష్ణ, నవీన్

మాజీ మంత్రి విజయరామా రావు చిరస్మరణీయుడు

మల్కాజిగిరి, మార్చి 13: మాజీ మంత్రి విజయరామారావు చిరస్మరణీయుడని నాయకులు అన్నారు. గురువారం అల్వాల్ చౌరస్తాలో మాజీ మంత్రి విజయరామా రావు రెండో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సరేందర్ రెడ్డి, విజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలి



ఈసీఐఎల్ సీఎండీ అనురాగ్ కుమార్‌కు సమస్యలపై వినతి పత్రం ఇస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

చర్లపల్లి/కాప్రా, మార్చి 13: ఈసీఐఎల్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్‌కుమార్‌ను, ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలపై చర్చించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో పలు పాఠశాలల అభివృద్ధికి ఈసీఐఎల్ సంస్థ చేసిన కృషిని ప్రస్తావించారు. నియోజకవర్గంలోని పలు పాఠశాలల అభివృద్ధి, కాలనీలో సీసీ కెమెరాలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టే విషయంపై చర్చించారు. అలాగే ఈసీఎల్ సంస్థ గ్రౌండ్లో ఎన్నో ఏళ్లుగా వాకింగ్ కోసం వచ్చే సీనియర్ సిటిజన్స్‌ను ఉదయం 3 గంటలు, సాయంత్రం 3 గంటలు వాకింగ్ కోసం అనుమతించాలని, స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పన, ఇప్పటికే కోర్టులో ఉన్న ఎంప్లాయిస్ ప్రాబ్లం త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎండీని కోరారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్ ఎంపీ, ఎమ్మెల్యేలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

సైనిక్‌పురిలోని వాటర్‌వర్క్స్ జీఎంసునీల్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, మార్చి 13: ప్రజలకు నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి సర్కిల్ జేఏసీ అధ్యక్షుడు వెంకన్న అన్నారు. గురువారం సైనిక్‌పురిలోని వాటర్ వర్క్స్ జీఎం సునీల్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌ల పరిధిలోని ఎండాకాలం ప్రజలకు నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఇదివరకే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారని అన్నారు. పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి నీటి సరఫరాను మెరుగు పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి(శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, రమేష్, లక్ష్మణ్ యాదవ్, భాగ్యనంద్ రావు, వంశీ ముదిరాజ్, రమేష్, శివగౌడ్, ఉస్మాన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ అయ్యేవరకు ఉద్యోగాల భర్తీని నిలిపివేయాలి

కీసర, మార్చి 13:ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ చేపట్టకుండానే ఉద్యోగాల ప్రక్రియను చేపడుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ దీక్ష కార్యక్రమానికి పూనుకున్నారు. గురువారం నాలువరోజు కీసరలోని అమరవీరుల స్థూపం వద్ద మండల ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్షల కార్యక్రమానికి దిగారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నేతలు అధిక సంఖ్యలో విచ్చేసి నిరసన దీక్షల్లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంచాల మహేందర్ పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధి బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఘట్ కేసర్, మార్చి 13: కిడ్నీ వ్యాధి బాధితులను ప్రభుత్వం అండగా ఉండి ఆదుకోవాలని మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి కోరారు. ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానలో ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరిండెంట్ డాక్టర్ అనురాధ, డాక్టర్ ప్రసాద్, డయాలసిస్ ఇన్‌చార్జి రాంరెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అనిల్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో కాలనీవాసుల నిరసన

ఉప్పల్ మార్చి13: ఉప్పల్‌లోని కురుమనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన షెడ్డును కొందరు ప్రైవేటు వ్యక్తులు మాయం చేశారని ఆరోపిస్తూ కాలనీ వాసులు, బీజేపీనాయకులు రేవెల్లి రాజు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం డీసీ చాంబర్ ఎదుట నిరసన చేపట్టారు.

16న మెగా జాబ్ మేళా

ఘట్‌కేసర్, మార్చి13: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 16న రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్‌లు సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా మహిళా జాబ్ మేళా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను పొందాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపారు. నగరంలోని నాగోల్ ఎస్‌వీ ఎం గ్రాండ్ హోటల్‌లో ఈ నెల 16న ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జాబ్ మేళా ఉంటుందని తెలిపారు.

తైబజార్ వేలం 19కి వాయిదా

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 13:నాగారం తైబజార్ వేలం పాట ఈనెల 19 కి వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తైబజార్ బహిరంగ వేలం పాటను గురువారం నిర్వహించాల్సి ఉండగా ఈ వేలం పాటలో ఎవరూ పాల్గొనకపోవడంతో తైబజార్ వేలం పాటను ఈనెల 19న మధ్యాహ్నం 12.30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు చెప్పారు.వేలం పాటలో పాల్గొనే వారు రూ. 2 లక్షలు మున్సిపల్ కమిషనర్,నాగారం పేరున డి.డి తీసి తేది 19న ఉదయం 11.30 గంటల లోపు కార్యాలయంలో సమర్పించి వేలం లో పాల్గొనాలని సూచించారు.

పార్కు స్థలాన్ని కాపాడాలి

పీర్జాదిగూడ మార్చి 13: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి పర్వతాపూర్ సత్యనారాయణపురం కాలనీకి ఆనుకుని ఉన్న సీపీఆర్ఐ రోడ్డులోని సర్వేనెంబర్ 34లోని పార్క్ స్థలంలో అక్రమంగా కొందరు వ్యక్తులు కలిసి నిర్మాణాలు చేపడుతున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం సత్యనారాయణపురం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ వాసులు ఉన్నారు.

గురుకుల్ సమస్యను అసెంబ్లీలో చర్చించాలి

ఘట్ కేసర్, మార్చి13: గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో చర్చించి అభివృద్ధికి బాలు వేయాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ కోరారు. ఘట్ కేసర్ పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద సేవ్ గురుకుల్ ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజగం శ్రీనివాస్ గుప్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు గురుకుల్ విద్యాలయాన్ని పరిరక్షించాలని కోరుతూ ఉత్తరాలను పోస్ట్ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పంది ప్రేమ్ కుమార్, కొత్తకొండ వెంకటేష్, బచ్చు నగేష్‌కుమార్, నర్రి శ్రీశైలం, మహేందర్, ఇమ్ము, దశరథి, మానుక శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మారింది...పనులు ఆగాయి

అసంపూర్తిగా అలియాబాద్-ఘన్‌పూర్ రోడ్డు

పూర్తి కాని ఆలియాబాద్-ఘనపూర్ రోడ్డు నిర్మాణ పనులు

శామీర్‌పేట, మార్చి 13 : ఏండ్లు గడుస్తున్నా ఆలియాబాద్-ఘనపూర్ రోడ్డుకు మోక్షం లభించడం లేదు. ఆర్భాటంగా రెండేండ్ల క్రితం ప్రారంభమైన రోడ్డు పనులు నేటికీ పూర్తి కాలేదు. ఈ రోడ్డు పూర్తయితే తమకెంతో సౌకర్యంగా ఉంటుంది.దూరభారం తగ్గుతుందని ప్రయాణికులు కన్న కల కలగానే మిగిలిపోతుంది. మండలం అలియాబాద్- ఘన్‌పూర్(మేడ్చల్ మండలం) వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులను 2023లో నాటి కార్మిక శాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి భూమి పూజ చేసి, ప్రారంభించారు. ఆరంభ శూర త్వం అన్నట్టు పనులు ప్రారంభంలో వేగంగానే జరిగినప్పటికీ ప్రభుత్వం మారగానే పనుల వేగం మందగించింది. అసంపూర్తి పనులతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.

తగ్గనున్న దూరభారం

అలియాబాద్ చౌరస్తా నుంచి ఘన్‌పూర్ వరకు ఏర్పాటు చేసిన రోడ్డు పలు గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మండలంలోని ఆలియాబాద్, లాల్‌గడి మలక్‌పేట, పొన్నాల్, శామీర్‌పేట, బాబాగూడ, పొన్నాల్, తూంకుంట మున్సిపాలిటీ, మూడుచింతలపల్లి,తుర్కపల్లి మండలాల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయి. ప్రజారోగ్యం ప్రధానంగా ఈ రోడ్డు ఏర్పాటుకు భీజం పడింది.మెడిసిటీ దవాఖాన చొరవతో మంజూరైన రోడ్డుతో మెడిసిటీ ఆస్పత్రితో పాటు మేడ్చల్ పట్టణం, మండలంలోని వివిధ గ్రామాలతో పాటు తూప్రాన్, దుండిగల్ ప్రాంతాలకు వెళ్లే వారికి కూడా అనుకూలంగా ఉంటుంది. ఈ లింక్ రోడ్డుతో మేడ్చల్ పట్టణానికి చేరుకోవడానికి దాదాపు 6 కిలో మీటర్ల దూరంతో పాటు అరగంట సమయం కలిసి వస్తుంది. ఆలియాబాద్ నుంచి మెడిసిటీ ఆస్పత్రికి ఈ మార్గం ద్వారా కేవలం 10 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

త్వరగా పూర్తి చేయాలి

ప్రజా సమస్య ను గుర్తించి ప్రజా సౌకర్యార్థం అలియాబాద్-ఘన్‌పూర్ లింక్ రోడ్డును ఏర్పాటుకు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పనులు ప్రారంభించారు. ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా పూర్తి చేస్తే ప్రజలకు, ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుంది.

-కనుకల కాశీదాస్, అలియాబాద్ గ్రామం.

దూరం,సమయం కలిసి వస్తుంది

అలియాబాద్-ఘన్‌పూర్ రోడ్డు మార్గంతో దూరంతో పాటు సమయం కలిసి వస్తుంది. మేడ్చల్-శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలను కలిపి అతిపెద్ద మార్గం అవుతుంది.వెంటనే రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యార్థంగా అందుబాటులోకి తీసుకురావాలి.

-నూనెముంతల రవీందర్‌గౌడ్, ప్రయాణికుడు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

బోడుప్పల్, మార్చి 13: నగర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ అనారు. గురువారం బోడుప్పల్ నగర పరిధిలోని సాయి నగర్ సబ్ స్టేషన్ డిస్ట్రిబ్యూషన్ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హబ్సిగూడ సర్కిల్ పరిధిలో రూ. 147 కోట్ల బడ్జెట్‌తో విద్యుత్ పనులు ఉన్నాయని ఆయన తెలిపారు. వాసవి నగర్, బీఎల్‌నగర్ శిల్పారామం మేడిపల్లి ప్రాంతాల్లో పనులు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. 90 నూతన 11 కె.వి ఫీడర్స్, 14 కె.వి ఫీడర్స్,545 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి విద్యుత్ కోతలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో బోడుప్పల్ ఏఈవేణుగోపాల్,అధికారులు,సిబ్బంది ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మల్కాజిగిరి, మార్చి 13: అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేసిన ఇంటిపై సివిల్ సప్లై అధికారులు దాడిచేసి పట్టుకున్న సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రాష్ట్ర సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ టీం ఆఫీసర్ రమేష్, ఏఎస్సీఓ సంధ్య ఆధ్వర్యంలో ఆనంద్‌బాగ్‌లోని ఆదిల్ నిల్వ చేసిన ఇంటిపై దాడులు నిర్వహించారు. దాడిలో 77క్వింటల్ బియ్యం, 22క్వింటల్ గోధుమలను సీజ్ చేశారు. దాడిలో మల్కాజిగిరి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్నారు.

పట్టుబడిన బియ్యంతో అధికారులు

మౌలిక వసతులు కల్పిస్తాం

మల్కాజిగిరి: డివిజన్ పరిధి ఎంక్లేవ్ ,మంజురంగ అపార్ట్మెంట్స్‌లో రోడ్డును మాజీ కార్పొరేటర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.20 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. బ్రమరాంబిక కాలనీ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు సుధాకర శర్మ ,సుమలత, బీవీఎస్ శాస్త్రీ శ్రీనివాస్, సూర్యకుమారి,కెవీఎస్ సుబ్రహ్మణ్యం, మురళి కృష్ణ, రుక్మిణి, బల్రామ్, కెవి చారి, జయ మ్మ, విశ్వానంద్ శాస్త్రి, వేణు, రంగనాయక్ శాస్త్రి ఎంవి లక్ష్మణ్, వేంకటేశ్వర రావు, కారుణ్య, గణేష్, శివాజీ, సాయి, గీత, కవిత, సుధా, వెంకన్న, రేనా, రాజు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

మేడ్చల్, మార్చి 13: వేసవి దృష్ట్యా ప్రజలు దాహార్తి తీర్చేందుకు మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌లో వంగరి సుశీల,శంకరయ్య దంపతుల జ్ఞాపకార్థం అనూష కలెక్షన్స్ యాజమాన్యం గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో వంగరి విక్రమ్ కుమార్, వంగరి నాగేశ్వరరావు, వేదాంశ్ పాల్గొన్నారు.

కిష్టాపూర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రం

జయశంకర్ చౌరస్తా వద్ద కామ దహనం

మేడ్చల్, మార్చి 13 : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా వద్ద గురువారం రాత్రి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, యువత పెద్ద ఎత్తున పాలుపంచుకున్నారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు భద్రారెడ్డి, నాయకులు ప్రవీణ్, సత్యపాల్ రెడ్డి, లింగం, రాంరెడ్డి, రామ్ ప్రసాద్, సత్యనారాయణ, సతీష్, సచిన్, నిషిత, కల్పన, అరుణ, మాధవి, రజిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కామదహనంలో పాల్గొన్న కాలనీవాసులు

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

శామీర్‌పేట, మార్చి 13 : శామీర్‌పేట మండల క్లస్టర్ స్థాయి పోటీలు గురువారం శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఈ పోటీలలో కాంప్లెక్స్ పరిధిలోని 10 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వేణు, మండల నోడల్ అధికారి కమలాకర్, ఉపాధ్యాయులు, ఆర్పీలు తదితలు పాల్గొన్నారు.

బహుమతులు పొందిన దేవరయాంజల్ విద్యార్థులు

ప్లాంక్ విన్యాసంలో ప్రభుత్వ విద్యార్థి ప్రపంచ రికార్డు

జవహర్‌నగర్, మార్చి 13: జవహర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రపంచ రికార్డు సాధించారు. ఇటీవల హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్లాంక్ విన్యాసం పోటీలను నిర్వహించగా జవహర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన త్రిశాంక్ విరామం లేకుండా ఒక నిమిషం పాల్గొని అద్భుత విజయం సాధించారు. ఈ మేరకు జవహర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం తైక్వాండో అకాడామీ మ